

చైర్మన్ అభ్యర్థి వంశీధర్, వార్డు అభ్యర్థులతో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మంత్రి ఉమా, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య

అభివృద్ధిని ఓర్వలేని వసూల్ బ్రదర్స్

మాజీ మంత్రి దేవినేని

నందిగామ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో నందిగామలో ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వసూల్ బ్రదర్స్ ఓర్వలేక పోతున్నారని మొండితోక సోదరులను ఉద్దేశించి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు. గురువారం నందిగామలో మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి శాఖమూరు వంశీధర్, 11, 12, 13, 14 వార్డుల అభ్యర్థులు గద్దె శేషుకుమారి, కొప్పాకుల వరలక్ష్మి, మెడ విజయ, షేక్ ఇమామ్‌హుస్సేన్‌లతో ప్రభుత్వ విప్ సౌమ్య, దేవినేని ఎన్నికల ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఉమా మాట్లాడుతూ.. గత ఐదేళ్ల వైకాపా పాలనలో వసూల్ బ్రదర్స్ నందిగామ నియోజక వర్గాన్ని భ్రష్టు పట్టించారని ఆరోపించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల్లో ఛైర్మన్, 31 వార్డుల అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని తెలిపారు. విప్ తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. అభివృద్ధి చేసి ఓటర్ల ముందుకు వచ్చి ఓట్లు అడుగుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర మహిళా నాయకురాలు యలగాల నూకానమ్మ, పట్టణ అధ్యక్షుడు యేచూరి రామకృష్ణ, షేక్ కరీముల్లా, శ్రీనివాసాచారి, పంగా సతీష్, మండవ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

A.P. STATE WAREHOUSING CORPORATION
(A Govt of A.P. Undertaking)
Head Office, 2nd Floor, Stalin Corporate Building, Autonagar, Vijayawada-7.
Phone: 0866-2556244, E-mail : apswhcesttsec@gmail.com

SWC/E1/191/H.Ins/2020 Date: 29-10-2026

TENDER NOTICE

Tenders are invited from the Service provider for Group Mediclaim Policy for Regular and Retired Employees (and their spouses) for a period of 1 (One) year. For details of the Health Insurance Coverage and eligibility conditions please visit Website **https://tender.apeprocurement.gov.in.** Interested service providers may contact at our Head Office Phone No. 0866-2556244, 9573403399. Tender Notice may also viewed in our website: **https://apswc.ap.gov.in**

Tender ID No. 1005419. Sd/- VC & Managing Director

పెనుగంచిప్రోలు సొసైటీ సేవలు స్ఫూర్తిదాయకం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలు సహకార సంఘం ద్వారా అందిస్తున్న సేవలు స్ఫూర్తి దాయకంగా ఉన్నాయని కేంద్ర కోఆపరేటివ్ మంత్రిత్వ శాఖ డిప్యూటీ కార్యదర్శి ఆర్.కె.మిశ్రా కొనియాడారు. శుక్రవారం సహకార సంఘాన్ని అడిషనల్ రిజిస్ట్రార్ గౌరి శంకర్, ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ రిజిస్ట్రార్ పి.కిరణ్‌కుమార్, కేడీసీసీ బ్యాంకు జనరల్ మేనేజర్ రంగబాబులతో కలిసి ఆయన సందర్శించారు. సొసైటీలో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనరిక్ మందుల దుకాణాన్ని, ఎరువుల షాపు, పెట్రోలు బంకు, చౌక ధరల దుకాణం, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. సహకార సంఘంలో క్యాష్ కౌంటర్, లాకర్‌తోపాటు రుణాలు మంజూరు, తిరిగి వసూళ్ల ప్రక్రియను తనిఖీ చేశారు. రైతులు, డ్వాక్రా మహిళలు, చిరు వ్యాపారులకు రుణాలు ఇస్తున్నట్లు సొసైటీ అధ్యక్షుడు కర్ల వెంకటనారాయణ తెలిపారు. దాదాపు రూ.వంద కోట్లకు పైగా టర్నోవర్ ఉందన్నారు. ఈసందర్భంగా సొసైటీ అభివృద్ధికి చేస్తున్న కృషికి వెంకటనారాయణ, సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు చీఫ్ మేనేజర్ పారుపల్లి దుర్గాప్రసాద్, స్థానిక బ్రాంచి మేనేజర్ లీలావతి, సొసైటీ సీఈవో యనమదల నరసింహారావు, మాజీ సీఈవో కొండలు శర్మ తదితరులు పాల్గొన్నారు.



క్యాష్ కౌంటర్‌ని పరిశీలిస్తున్న డిప్యూటీ కార్యదర్శి ఆర్.కె.మిశ్రా, బృందం

రైతులూ.. అధైర్యపడొద్దు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: తుపాను వల్ల పంటలు నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దని, ప్రభుత్వం ఆదుకుంటుందని కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. గుణదల ప్రాంతంలో అర్నబ్ తుపాను ప్రభావానికి నేలకొరిగిన వరి పొలాలను, గరికపాడు వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులతో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. పంట నష్టాన్ని అంచనా వేసి, రైతులకు సహాయం అందిస్తామని తెలిపారు. గరికపాడు (ఏఆర్ఎస్) ప్రిన్సిపల్ సైంటిస్టు డాక్టర్ ఎ.సుబ్బిరామిరెడ్డి, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.రవికిశోర్, క్రాప్ ప్రొడక్షన్ ఎస్.ఎం.ఎస్. డాక్టర్ పి.శివప్రసాద్, గరికపాడు (కేవీకే) ఎస్.ఎం.ఎస్. డాక్టర్ ఎన్.రాజశేఖర్, వ్యవసాయ శాఖ టెక్నికల్ ఏవో ఎస్.వాణి, శ్రీలత, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. రామవరప్పాడు, కొత్తూరు తాడేపల్లి, పాతపాడు ప్రాంతాల్లో శాస్త్రవేత్తలు, అధికారులు పరిశీలించారు.



విజయవాడ శివారులో నేలకొరిగిన వరి

560 హెక్టార్లలో దెబ్బతిన్న వరి..

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: అర్నబ్ తుపాను ప్రభావంతో జిల్లాలో 560 హెక్టార్లలో వరి పంటకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయాధికారులు ప్రాథమిక అంచనా వేశారు. 3.4 హెక్టార్లలో అపరాల పంట దెబ్బతింది. విజయవాడ అర్బన్, గ్రామీణ మండలం, ఇబ్రహీంపట్నం, రెడ్డిగూడెం, తిరువూరు, వత్సవాయి, పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట మండలాల్లోని 64 గ్రామాల్లో 895 మంది రైతులకు చెందిన వరి పాడైంది. రెడ్డిగూడెంలో మూడు హెక్టార్లలో పెసర, తిరువూరులో 0.4 హెక్టార్లలో మినుము నష్టం వాటిల్లింది. జిల్లాలో వరి 48,005 హెక్టార్లలో వేశారు. పొలాల్లోని వర్షపు నీటిని బయటకు పంపించాలని, కోత దశలో ఉంటే మొలక రాకుండా, గింజ రంగు మారకుండా ఉండడానికి 5 శాతం ఉప్పు ద్రావణాన్ని చల్లాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు.

పంట నష్టాల నివారణకు తక్షణ చర్యలు

తిరువూరు, న్యూస్‌టుడే : తుపాను అనంతరం ప్రజలకు సురక్షిత తాగునీరు అందించడంతో పాటు, పంట నష్టాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. తిరువూరు మండలంలోని పలు ప్రాంతాల్లో ఆయన గురువారం పర్యటించారు. లక్ష్మీపురంలోని వాటర్ ట్యాంకు వద్ద తాగునీటి నాణ్యతను పరిశీలించారు. మల్లెల గ్రామంలో గాలులకు నేలవాలిన వరి పంటను చూశారు. తిరువూరు మున్సిపల్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలను నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. శ్రీవాహిని ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రం, స్ట్రాంగ్ రూమ్‌లను సందర్శించారు. తిరువూరు ఆర్డీవో కుమార్, మున్సిపల్ కమిషనర్ మనోజ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రేపటితో సరస్ మేళా ముగింపు

భవానీపురం, న్యూస్‌టుడే: భవానీపురంలోని పున్నమిఘాట్ వేదికగా నిర్వహిస్తున్న సరస్ మేళా ఈనెల 31తో ముగియనుంది. తుపాను కారణంగా ఈనెల 28న నిలిచిన సరస్ మేళాలోని స్టాల్స్ తిరిగి గురువారం ప్రారంభమయ్యాయి. మేళా ముగింపు దశకు చేరడంతో సందర్శకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్టాల్స్, ఫుడ్‌కోర్టులు కోలాహలంగా మారింది. కలెక్టర్ లక్ష్మీశ, సెర్ప్ డైరెక్టర్ చక్రవర్తి, డీఆర్‌డీఏ పీడీ నాంచారరావు, తదితరులు స్టాళ్లను పరిశీలించారు.



స్టాళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ తదితరులు

ద్విచక్ర వాహనంపైనే ప్రచారం

మోకాళ్ల శస్త్రచికిత్సతో నడవలేని స్థితి

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ పురపాలక సంఘ ఎన్నికల్లో కూటమి పార్టీల ఛైర్మన్ అభ్యర్థి శాఖమూరు వంశీధర్, వార్డు అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ నందిగామ మాజీ సర్పంచి శాఖమూరు స్వర్ణలత విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. గత నెలలో ఆమె రెండు మోకాళ్లకు శస్త్ర చికిత్స చేయించుకున్నారు. నడవలేని పరిస్థితుల్లో ఉన్నప్పటికీ భర్త వంశీధర్‌తో పాటు 31 వార్డుల్లోనూ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేయాలని ప్రతిరోజు ప్రచారం నిర్వహిస్తున్నారు. స్కూటీపై వెళ్లి వార్డు అభ్యర్థులతో కలిసి ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు. తెదేపా నుంచి 2001 నుంచి 2006 వరకు నందిగామ సర్పంచిగా, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో రెండు సార్లు మున్సిపల్ కౌన్సిలర్‌గా ఆమె పని చేశారు.



స్కూటీ మీద ప్రచారంలో స్వర్ణలత

ధర వరలు

వంకాయలు-20/24, టమాటా-38, బెండ-22, పచ్చిమిర్చి-38, కాకర-32, బీర-34/36, క్యాలీఫ్లవర్-30/35, క్యాబేజీ-25, క్యారెట్-46, దొండ-16, బంగాళదుంప-25, ఉల్లిపాయలు-39, గోరుచిక్కుళ్లు-24, దోస-24, సొర-10/12, పొట్ల-15/20, అరటికాయ-7/6, చామదుంప-32, అల్లం-76, మునగ-6/7, ఆకుకూరలు (కట్ట)-4/10, కంద-34, బీట్‌రూట్-36, కీరదోస-42, బీన్స్-88, క్యాప్సికమ్-66, చింతకాయలు-120, నిమ్మ (డజను)-50/60, కొత్తిమీర-20/40, పుదీనా-5/10/20, ముల్లంగి-8/10, పచ్చిమామిడి-15/18 (నిన్నటివి). నగరంలోని రైతుబజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి.

- న్యూస్‌టుడే, విజయవాడ రైతుబజారు

ప్రజారోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: తుపాను ప్రభావం తగ్గిన నేపథ్యంలో ప్రజారోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ జి.లక్ష్మీశ ఆదేశించారు. గురువారం టెలీకాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సమన్వయంతో పని చేయాలని డీపీవో, డీఎంహెచ్‌వో, మున్సిపల్ అధికారులకు సూచించారు. సురక్షిత తాగునీరు, వ్యక్తిగత పరిశుభ్రత, దోమల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అవసరమైన మందులు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో రూ.ల్లో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 251 చికెన్ స్కిన్‌లెస్ - 284. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 142, 151, 162 చికెన్ విత్ స్కిన్ - 270 చికెన్ స్కిన్‌లెస్ - 280.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిష్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రీయల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
వెబ్‌సైట్ : https://www.shriramfinance.in/auction
జోనల్ కార్యాలయం : అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ-522002, మరియు బ్రాంచ్ ఆఫీస్ : ఇబ్రహీంపట్నం

శ్రీ పి. నరేంద్ర కుమార్ గారికి చెందిన స్థిరాస్తుల వేలం అమ్మకపు నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ లోని రూల్ 9(1) ప్రకారం జారీ చేయబడినది. గతంలో **30-05-2026** వ తేదీన జారీ చేసిన 30 రోజుల విక్రయ ఉద్దేశిత నోటీసు గడువు ముగిసిన తర్వాత జారీ చేయబడినది. చట్టం 54/2002 ఆర్/డబ్ల్యు 8(6) లోని సెక్షన్ 13(8) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం మీరు మీ ఋణ విముక్తి హక్కు వినియోగించుటలో విఫలమైనందున, ఈ-వేలం విక్రయ నోటీసు జారీ చేయబడినది. దీని ద్వారా ఋణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులు/సహ-ఋణ గ్రహీతలకు సమాచారం అందించడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/హామీదారు మరియు తనఖాదారులు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద తాకట్టు/ఛార్జ్ చేయబడిన ఈ క్రింద వివరించబడిన స్థిరాస్తులు **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది అలా", "ఎలా ఉన్నది అలానే"** మరియు **"అక్కడ ఏమి ఉన్నదో అది"** ప్రాతిపదికన **ది.07-12-2026** వ తేదీన ఉ॥ 11.00 గం॥ల నుండి మధ్యాహ్నం 01.00 గం॥ల వరకూ విక్రయించబడును. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బకాయిని రాబట్టుకొనుటకు గాను **ది.07-05-2022** నాటికి బకాయి **రూ.2,89,33,118/- (అక్షరాల రెండు కోట్ల ఎనభైతొమ్మిది లక్షల ముప్పైమూడు వేల నూటపద్దెనిమిది రూపాయలు మాత్రమే)** తదుపరి జమకాని వడ్డీ, ఖర్చులు మరియు ఇతరు ఋసుములు వసూలు కోసం ఈ విక్రయం జరుగుతుంది. దీనికి సంబంధించి సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద పేర్కొన్న ఋణగ్రహీతలు/హామీదారులకు నోటీసు జారీ చేయడమైనది.

అగ్రిమెంట్ నెం. **IBPATTF1903150001**

ఋణగ్రహీత(లు)/హామీదారు(ల) పేర్లు మరియు చిరునామా:

1) జూలపల్లి మనోహర్ బాబు, తండ్రి : జూలపల్లి కృష్ణారావు, వయస్సు : 41 సం॥లు, ఒసిసి : శ్రీ అంజనేయ రెస్టారెంట్స్, నివాసము : హెచ్.నెం.4-26, రామాలయం వీధి, పైడురుపాడు, విజయవాడ, కృష్ణా జిల్లా-521241
2) జె. రజని, భర్త : మధు బాబు, హెచ్.నెం.4-26, రామాలయం వీధి, పైడురుపాడు, విజయవాడ, కృష్ణా జిల్లా-521241
3) చింతా మాధవి, భర్త : మధు బాబు, వయస్సు : 44 సం॥లు, హెచ్.నెం.34-2-49, గాంధీబొమ్మ రోడ్డు, పుష్పా హోటల్, కస్తూరిభాయ్ పేట, విజయవాడ, కృష్ణా జిల్లా-520010
4) వేముల గిరిజ, భర్త : లక్ష్మణరావు, వయస్సు : 44 సం॥లు, నివాసము : హెచ్.నెం.2, పైడురుపాడు,విజయవాడ (రూరల్), కృష్ణా జిల్లా-521241.
5) పి. నరేంద్ర కుమార్, తండ్రి : వెంకట అప్పారావు, వయస్సు : 47 సం॥లు, నివాసము : హెచ్.నెం.1-220, పేటేరు గ్రామము, రేపల్లె మండలం, గుంటూరు జిల్లా-522265.
6) సిహెచ్. మధు బాబు, తండ్రి : సిహెచ్. సింహాచలం, వయస్సు : 55 సం॥లు, నివాసము : హెచ్.నెం.34-2-49, గాంధీబొమ్మ రోడ్డు, పుష్పా హోటల్, కస్తూరిభాయ్ పేట, విజయవాడ, కృష్ణా జిల్లా-520010.

స్థిరాస్తి వివరణ : (శ్రీ పి. నరేంద్ర కుమార్ గారికి చెందిన అస్తి) : ఐటమ్ నెం.1 : గుంటూరు జిల్లా, రేపల్లె సబ్ జిల్లా, రేపల్లె మండలం, పేటేరు గ్రామపంచాయతీ ఏరియా, పేటేరు గ్రామము, డి.నెం.251/1 నందు మొత్తం ఎ.8.26 సెంట్ల విస్తీర్ణము అందులో ఎ.1.00 సెంట్లు లేదా 0.404 లేదా 4840 చ॥గ॥ల విస్తీర్ణముగల వ్యవసాయేతర భూమికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు:** కాగిత సామ్రాజ్యం యొక్క భూమి, **పడమర:** పల్నాటి గోపాలరావు యొక్క భూమి,**ఉత్తరం:** పోలిమేర డొంక, **దక్షిణం:** పల్నాటి నరేంద్ర కుమార్ యొక్క భూమి. **పై హద్దుల మధ్యగల ఎ.1.00 సెంట్లు లేదా 0.404 లేదా 4840 చ॥గ॥ల విస్తీర్ణముగల వ్యవసాయేతర భూమి మాత్రమే. (రేపల్లె యస్.ఆర్.ఓ.లోని దస్తావేజు నెం.3534/2010 కు సంబంధించిన అస్తి).**

ఐటమ్ నెం.2 : గుంటూరు జిల్లా, రేపల్లె సబ్ జిల్లా, రేపల్లె మండలం, పేటేరు గ్రామపంచాయతీ ఏరియా, పేటేరు గ్రామము, డి.నెం.251/1 నందు మొత్తం ఎ.8.26 సెంట్ల విస్తీర్ణము అందులో ఎ.2.00 సెంట్లు లేదా 0.808 లేదా 9680 చ॥గ॥ల విస్తీర్ణముగల వ్యవసాయేతర భూమికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు:** పంట చేడు మరియు పల్నాటి నరేంద్ర యొక్క భూమి, **పడమర:** సర్కారు రోడ్డు పోరంబోకు, **ఉత్తరం:** అబ్దుల్ జలీల్ మొ॥ వారి యొక్క భూమి, **దక్షిణం:** పల్నాటి నరేంద్ర కుమార్ యొక్క భూమి. **పై హద్దుల మధ్యగల ఎ.2.00 సెంట్లు లేదా 0.808 లేదా 9680 చ॥గ॥ల విస్తీర్ణముగల వ్యవసాయేతర భూమి మాత్రమే. (రేపల్లె యస్.ఆర్.ఓ.లోని దస్తావేజు నెం.3147/2009 కు సంబంధించిన అస్తి).**

ఐటమ్ నెం.3 : గుంటూరు జిల్లా, రేపల్లె సబ్ జిల్లా, రేపల్లె మండలం, పేటేరు గ్రామపంచాయతీ ఏరియా, పేటేరు గ్రామము, డి.నెం.251/1 నందు మొత్తం ఎ.8.26 సెంట్ల విస్తీర్ణము అందులో ఎ.1.06 సెంట్లు లేదా 0.429 లేదా 5130.4 చ॥గ॥ల విస్తీర్ణముగల వ్యవసాయేతర భూమికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు:** అరేపల్లి సుబ్బయ్య మొ॥ వారి యొక్క భూమి, **పడమర:** సర్కారు రోడ్డు పోరంబోకు, **ఉత్తరం:** పల్నాటి నరేంద్ర కుమార్ యొక్క భూమి, **దక్షిణం:** కాగిత కామేశ్వరరావు యొక్క భూమి. **పై హద్దుల మధ్యగల ఎ.1.06 సెంట్లు లేదా 0.429 లేదా 5130.4 చ॥గ॥ల విస్తీర్ణముగల వ్యవసాయేతర భూమి మాత్రమే. (రేపల్లె యస్.ఆర్.ఓ.లోని దస్తావేజు నెం.3148/2009 కు సంబంధించిన అస్తి).**

పూర్వ భారములు, ఏవైనా : ఏమీ లేవు.

అగ్రిమెంట్ నెం.	ఆస్తి యొక్క రిజర్వు ధర	ఇ.యం.డి. మొత్తం	ఇ.యం.డి. చెల్లించు విధానం	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేది	ఇ.యం.డి. చెల్లించు తేది	ఆస్తి తనిఖీ చేయు తేది
IBPATTF1903150001	ఐటమ్ నెం.1 : రూ.45,00,000/- (అక్షరాల నలభై ఐదు లక్షల రూపాయలు మాత్రమే) ఐటమ్ నెం.2 : రూ.90,00,000/- (అక్షరాల తొంభై లక్షల రూపాయలు మాత్రమే) ఐటమ్ నెం.3 : రూ.47,70,000/- (అక్షరాల నలభై ఏడు లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే)	ఐటమ్ నెం.1 : రూ.4,50,000/- (అక్షరాల నాలుగు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) ఐటమ్ నెం.2 : రూ.9,00,000/- (అక్షరాల తొమ్మిది లక్షల రూపాయలు మాత్రమే) ఐటమ్ నెం.3 : రూ.4,77,000/- (అక్షరాల నాలుగు లక్షల డెబ్బైఏడు వేల రూపాయలు మాత్రమే)	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరుతో డి.డి. రూపంలో చెల్లించగలరు.	రూ.25,000/-	07-12-2026	05-12-2026	04-12-2026
				సంప్రదించవలసిన వ్యక్తి: అధీకృత అధికారి: సిహెచ్. లక్ష్మీనారాయణ, 8367466865. కె.సిహెచ్. శ్రీనివాసరావు 9989338862			

ఆసక్తి గల బిడ్డర్లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్ సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి. మెస్సర్స్ **శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్,** సంప్రదించాల్సిన వ్యక్తి శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్‌నెం.**9833922941**, మెయిల్ ఐడి: **gaurav.n@samil.in** నందు సంప్రదించవచ్చును మరియు ఆస్తికి సంబంధించిన ఏవైనా వివరాల కోసం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి, శ్రీ లక్ష్మి నారాయణ చీరకాల, ఫోన్: **8367466865** నందు ఆఫీసు పనిదినములలో సంప్రదించవచ్చును.

మరే ఇతర ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **"శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్"** యొక్క వెబ్‌సైట్: (**https://eauctions.Samil.in/home**)ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరములకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింక్ **https://www.shriramfinance.in/auction** ను చూడగలరు.

గమనిక: ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి, చెన్నై వారి ఉత్తర్వుల ప్రకారం 'శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీ నాటి పేరు మార్పును అనుసరించి ఇన్ కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో 'శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.

ప్రదేశం : విజయవాడ, తేది: **29-10-2026** సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

అంకుశం రాజా పీటీ వారెంట్‌కు కోర్టు అనుమతి

ఈనాడు, అమరావతి: మాషాఅల్లా ఎంటర్‌ప్రైజెస్ మోసం కేసులో ప్రధాన నిందితుడు అంకుశం రాజా పీటీ వారెంట్‌కు కోర్టు అనుమతించింది. కోడిపిల్లల పెంపకం పేరుతో మోసం కేసులో సత్యనారాయణపురం పోలీసులు ఇటీవల ఎంఎస్‌జే కోర్టులో పీటీ వారెంట్ దాఖలు చేశారు. ఇది గురువారం విచారణకు వచ్చింది. దీనిని న్యాయాధికారి సునీల్‌కుమార్ అనుమతించారు. నిందితుడిని శుక్రవారం కోర్టులో హాజరుపర్చాలని ఉత్తర్వుల్లో ఆదేశించారు.

రావణ్ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

ఈనాడు, అమరావతి: యూట్యూబర్ రావణ్ బెయిల్ పిటిషన్‌పై కోర్టులో విచారణ వాయిదా పడింది. బెయిల్ పిటిషన్‌పై విచారణ.. గురువారం నాలుగో ఏడీజే కోర్టులో విచారణకు వచ్చింది. డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ బైరా రామకోటేశ్వరరావు, నిందితుడి తరపు న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వినతి మేరకు తదుపరి విచారణను వచ్చే నెల 5వ తేదీకి న్యాయాధికారి వాయిదా వేశారు.

ఎత్తిపోతల పనులకు రూ.698.90 కోట్లు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: చింతలపూడి ప్రాజెక్టుకు అనుబంధంగా వేంపాడు మేజర్ ఆయకట్టులోని 50,000 ఎకరాల మెరక భూములకు సాగునీటికి అందించే ఎత్తిపోతల పథకాలకు రూ.698.90 కోట్లతో రూపొందించిన ప్రతిపాదనను రాష్ట్ర మంత్రి మండలి గురువారం ఆమోదం తెలిపింది. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని విస్సన్నపేట, ముసునూరు, రెడ్డిగూడెం, చాట్రాయి, నూజివీడు మండలాల్లోని మెరక భూములకు సాగునీటి సౌకర్యం కల్పించే కోటపాడు ఎత్తిపోతల, చనుబండ, విస్సన్నపేట (1, 2, 3 దశలు) ఎత్తిపోతల పంప్ హౌస్, ప్రధాన కాలువల రూపకల్పన, నిర్మాణ పనులను కొనసాగించడానికి వీలు కలుగుతుంది.

వేదాద్రిలో ఏపీఐఐసీకి 713.4 ఎకరాల కేటాయింపు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట మండలంలోని వేదాద్రి గ్రామంలో డిఫెన్స్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు ముందడుగు పడింది. వేదాద్రి గ్రామంలోని 221 సర్వే నంబరులో ఉన్న 713.4 ఎకరాల ప్రభుత్వం భూమిని ఏపీఐఐసీకి కేటాయిస్తూ గురువారం రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించింది. ఆ గ్రామ పరిధిలోని 713.4 ఎకరాల్లో డిఫెన్స్ క్లస్టర్‌తో కూడిన పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేయబోతున్నారు. ఇక్కడ ఎకరం మార్కెట్ విలువ రూ.23.75 లక్షలుగా నిర్ణయించారు. ఈ మొత్తం భూమి విలువ సుమారు 169.37 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు.

జిల్లా అంతటా వర్షాలు

ఇబ్రహీంపట్నంలో 54.8 మి.మీ.

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: అర్నబ్ తుపాను ప్రభావంతో జిల్లా అంతటా వర్షాలు కురిశాయి. బుధవారం ఉదయం 8.30 గంటల నుంచి గురువారం ఉదయం 8.30 గంటల వరకు నమోదైన వివరాలు ఇవీ.. ఇబ్రహీంపట్నం 54.8, విజయవాడ ఉత్తరం 53.6, విజయవాడ గ్రామీణ 51.2, విజయవాడ సెంట్రల్, పశ్చిమ 50.6, విజయవాడ పటమట 48.2, మైలవరం 44.8, వీరులపాడు 38.8, జి.కొండూరు 30.8, ఎ.కొండూరు 28.8, కంచికచర్ల 28.6, రెడ్డిగూడెం 24, విస్సన్నపేట 21.4, చందర్లపాడు 16.6, జగ్గయ్యపేట 16.2, గంపలగూడెం 15.2, తిరువూరు 14.2, నందిగామ 13, పెనుగంచిప్రోలు 9.4, వత్సవాయిలో 8.4 మిల్లీమీటర్ల మేర వర్షం పడింది.

గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్, విజయవాడ వారి ఎదుట

ఫస్ట్ అప్పీల్ నెం. 185 ఆఫ్ 2026

వీరి మధ్య:
రెయిన్‌బో చిల్డ్రన్ హాస్పిటల్ మరియు మరొకరు ...అప్పీలుదారులు
మరియు
యాస్మిన్ సహేరా MD మరియు ఇతరులు ...ప్రతివాదులు (రెస్పాండెంట్లు)
వీరికి: డాక్టర్ బొత్స సృజన, రెయిన్‌బో చిల్డ్రన్ హాస్పిటల్, 48-10-12/2A, సర్వీస్ రోడ్, కరెన్సీ నగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520 008. ... 2వ ప్రతివాది

అప్పీలుదారులైన రెయిన్‌బో చిల్డ్రన్ హాస్పిటల్ వారు విజయవాడలోని గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ఎదుట ఫస్ట్ అప్పీల్ నెం. 185/2026ను దాఖలు చేశారని దయచేసి గమనించగలరు. ఈ అప్పీలు, తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరంలోని జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ వారు సి.సి. నెం. 155/2024లో 29-08-2025న జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తోంది.

మీ చిరునామాకు పంపబడిన వ్యక్తిగత నోటీసులు "సూచనలు లేకుండా వెళ్లిపోయారు" (left without instructions) అనే షరాతో వాపసు వచ్చినందున, గౌరవ కమిషన్ వారు 03-07-2026న ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకున్నారు. కృష్ణా జిల్లా ఎడిషన్ ఈనాడు దినపత్రికలో ఈ పేపర్ పబ్లికేషన్ ద్వారా మీకు ప్రత్యామ్నాయ పద్ధతిలో నోటీసు జారీ చేయడానికి అప్పీలుదారుల దరఖాస్తును కమిషన్ అనుమతించింది.

గౌరవ కమిషన్ ఈ కేసు తదుపరి విచారణను 16-11-2026కు వాయిదా వేసినట్లు మీకు దీని ద్వారా తెలియజేయడమైనది. మీరు విచారణ సమయంలో స్వయంగా కానీ లేదా తగిన అధికారం ఉన్న న్యాయవాది ద్వారా కానీ విజయవాడలోని గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ఎదుట హాజరుకావాలి. ఒకవేళ మీరు హాజరుకాకపోయినా లేదా స్పందించకపోయినా, గౌరవ కమిషన్ వారు ఈ అప్పీలును ఎక్స్-పార్టీ (ఏకపక్షంగా) విచారించి, కట్టుబడి ఉండేలా ఉత్తర్వులు జారీ చేయవచ్చని దయచేసి గమనించగలరు.

కోర్టు ఉత్తర్వుల మేరకు
శ్రీ వెంకటేష్ చల్లా, అప్పీలుదారుల న్యాయవాది,
#201, SPs రివర్ వ్యూ అపార్ట్‌మెంట్స్, తాడేపల్లి సర్వీస్ రోడ్,
మణిపాల్ హాస్పిటల్ దగ్గర, ఫోన్: 98490 52222.

पंजाब नैशनल बैंक పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ)
ఎస్ఎఎంబి చెన్నై, 4వ అంతస్తు, పిఎన్‌బి టవర్స్, 46-49/నెం.46-49, రోయపేట హైరోడ్, చెన్నై-14.
ఫోన్: 28112261-90, మెయిల్:zs8341@pnb.bank.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు విక్రయ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 9(1)తో చదువబడు రూలు 8(6) నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం విక్రయ ప్రకటన. సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటర్(ల)కు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/ఛార్జిచేయబడిన మరియు బ్యాంక్ /సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనత చేపట్టబడిన దిగువతెలిపిన స్థిరాస్తి, బ్యాంక్/సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావల్సిన బకాయిలను సంబంధిత రుణగ్రహీత(లు) మరియు గ్యారంటర్(లు) నుండి రాబట్టుకునేందుకు దిగువనివ్వబడిన పట్టికలో పేర్కొనబడిన తేదిన "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే" ప్రాతిపదికన విక్రయించబడుతుంది. రిజర్వు ధర మరియు ధరావతు వివరాలు దిగువనివ్వబడిన పట్టికలో సంబంధిత ఆస్తికి ఎదురుగా పేర్కొనబడినవిధంగా ఉన్నవి.

సెక్యూర్డ్ అసెట్స్ షెడ్యూలు

క్ర. సం	శాఖ పేరు / ఖాతా పేరు / రుణగ్రహీత/గ్యారంటర్ల A/c / పేరు మరియు చిరునామా	తనఖాపెట్టబడిన స్థిరాస్తుల వివరము/యజమాని పేరు [అస్తి(అస్తులను) తనఖాపెట్టినవారు]	ఎ) SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండు నోటీసు తేది బి) సదరు తేదీ నాటికి బకాయి మొత్తం సి) SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(4) క్రింద స్వాధీనత ప్రకటన తేది డి) స్వాధీనత స్వభావము లాంఛనప్రాయ/భౌతిక/సంభావిత ఇ) వ్యాజ్యాల వివరం	ఎ) రిజర్వు ధర బి) ఇఎండి సి) బిడ్ పెంపుదల మొత్తము	ఇఎండి సొమ్ము చెల్లించవల్సిన తేదిసమయం / ఇ-వేలం తేదీ/సమయం / అస్తి తనిఖీ	సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు తెలిసిన మేరకు ఎన్‌కంబ్రెన్స్‌ల వివరాలు
1	BO: SAMB, చెన్నై 1) మెసర్స్ రాధామాధవ్ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్. ఎ) ఆర్ఎస్ నం.63/13, 63/14, 63/15, 63/16, డి.నం.5-110, నేషనల్ హైవే, నం.5, ప్రసాదం పాడు (గ్రామం), విజయవాడ-521108 మరియు బి) ఇ.నెం. 40-15-8/2, నందమూరివారి వీధి, బృందావన్ కాలని, విజయవాడ-520010. 2) మాగంటి సుబ్రమణ్యం (మరణించారు) వారి చట్టబద్ధవారసులు మాగంటి శారదాదేవి మరియు ఇతరులు 3) మాగంటి చంద్రమౌళి 4) మాగంటి వేణుగోపాల్ 5) మాగంటి వెంకట శ్రీనివాస్ 6) మాగంటి మధుసూదనశర్మ,2 నుంచి 6 వరకు గల వారి చిరునామా: ఇ.నెం.40-15-8/2, నందమూరి వారి వీధి, బృందావన్‌కాలని, విజయవాడ-520010.	కృష్ణాజిల్లా, గుణదల సబ్ రిజిస్ట్రార్, విజయవాడ రూరల్ మండలం, ప్రసాదంపాడు గ్రామ పంచాయతి ప్రాంతం, ప్రసాదం పాడు గ్రామం, ఆర్.ఎస్.నం. 63/13, 63/14 ,63/15, 63/16లోని మొత్తం విస్తీర్ణం 7381 చ.గజాలలో 7381 చ.గజాల స్థలం, రోడ్ వెడల్పు 659.05 చ.గజాలు పోగా మిగిలిన ప్లాటు ఏరియా 6721.95 చ.గజాలలోని ఆర్‌సిసి భవనం గల స్థలం యావత్తు, శ్రీ మాగంటి సుబ్రమణ్యం తండ్రి స్వర్గీయ మాగంటి వెంకటేశ్వర్లు పేరిట గలది. హద్దులు: **తూర్పు:** సీడ్స్ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆస్తి. **దక్షిణం:** జాతీయ రహదారి రోడ్డు, **పడమర:** 15.00 అడుగుల వెడల్పు పంచాయతి రోడ్డు. **ఉత్తరం:** బండ్ రైవాస్ కాలువ.	ఎ) 06.06.2022 బి) 30.09.2026 నాటికి రూ.75,86,96,880.70 ప్లస్ తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు సి) లాంఛనప్రాయ స్వాధీనత తేది: 12.08.2022 డి) భౌతిక స్వాధీనత తేది: 07.12.2022 ఇ) డిఆర్‌టి విశాఖపట్నంలో ఎస్ఏ 194/2026	రూ.52,50,00,000/- రూ.5,25,00,000/- రూ.5,00,000/-	23.11.2026న సా.5.00 గం.కు లేదా ఆలోగా / 24.11.2026 ఉ.11.00 గం. నుండి సా.4.00 గం.వరకు / 16.11.2026 (అధీకృత అధికారి ముందస్తు అనుమతితో)	అధీకృత అధికారికి తెలిసినంత వరకు ఎట్టి ఎన్‌కంబ్రెన్సులు లేవు. బిడ్డర్లు బిడ్డింగ్‌కు ముందు వారు తగు శ్రద్ధ వహించవల్సిందిగా విజ్ఞప్తి.

నియమ నిబంధనలు: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లో సూచించబడిన నియమ నిబంధనలు మరియు దిగువ అదనపు నిబంధనలకు లోబడి విక్రయం ఉంటుంది. (1) **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే"** ప్రాతిపదికన ఆస్తులు విక్రయించబడును. (2) ఇక్కడ పైన తెలిపిన షెడ్యూలులోని హామీగా ఉంచబడిన ఆస్తుల వివరాలు అధీకృత అధికారి వద్ద గల ఉత్తమ సమాచారం మేరకు తెలుపబడినవి కానీ, ఈ ప్రకటనలోని ఏవైనా తప్పులు, ప్రకటనలో పొరపాట్లకు లేదా వదిలివేయబడిన వాటికి అధీకృత అధికారి బాధ్యత వహించరు. (3) వెబ్‌సైట్ https://baanknet.com వద్ద ఏర్పాటుచేయబడిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా, దిగువ సంతకందారుచే 24.11.2026న ఉ.11.00గం నుంచి సా.4.00గం వరకు విక్రయం జరుపబడును. (4) విక్రయం యొక్క మరింత వివరమైన నియమ నిబంధనలకు https://baanknet.com & www.pnbindia.in ను చూడండి.

తేది 29.10.2026 ప్రదేశం: చెన్నై. సం/- (జి.జయాకర్ రావు) చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సెక్యూర్డ్ క్రెడిటార్, కాంటాక్ట్ నెం.98662 70552.

SARFAESI చట్టం, 2002 లోని రూల్ 8(6) మరియు రూల్ 9(1) కింద చట్టబద్ధ విక్రయ ప్రకటన.

91.9FM Vijayawada
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU e Classifieds

FINANCIAL SERVICES

లేక్ ల్యాండ్ CO. అన్ని ప్రాపర్టీ, LAP, బిజినెస్, వ్యవసాయ, టేకోవర్ పర్సనల్, గ్రూప్ లోన్లు @ 7% వడ్డీ నుండి ఏజెంట్లు కావలెను. మంచి కమీషన్ 8961920779

REAL ESTATE

PLOT FOR SALE

Gated community CRDA / RERA approved plots on Peddapulipaka-Chodavaram Main Road, within 7 KM / 15 minutes from Benz Circle, Vijayawada. Contact: 9966116668 / 9550435888

TO LET

కృష్ణలంక సబ్‌వే దగ్గర, SBI రోడ్ గుండుకోటయ్య వీధి ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు & ఆఫీసులకు AC రూమ్స్ నెలవారి అద్దెకు. ✆ 92908 05154.

JOBS

Wanted Computer Operator, Godown Incharge, Auto Driver, for Sri Ashoka Enterprises, Moghalraj puram, Vijayawada. ✆ 99080 40043.

Hotel & Business Mgt College Required Vice Principal, BDM Faculty with MBA, Telecallers. Poranki, VJA. ✆ 75690 00166.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జిస్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 13000/- నుండి 16000/- వరకు ఇవ్వబడును (ఉచిత భోజనం, వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 23 నుండి 45 సంవత్సరముల మధ్య ఉండవలెను. వివరములకు సంప్ర: 92484 45628.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు క్లాస్ ఇన్‌ఛార్జిస్ & క్యాంపస్ ఇన్‌ఛార్జిస్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 14000/- నుండి 25000/- వరకు ఇవ్వబడును. అర్హతలు: ఇంటర్ నుండి పి.జి వరకు, వయస్సు: 23 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాల వరకు ఉండవలెను. వివరాలకు సంప్రదించగలరు: 92484 45628.

Only for Retires: MNC Co లో వర్క్‌ఫ్రంహోమ్ కొరకు ఆల్‌రిటైర్డ్ VRS, Ex సర్వీస్ మెన్ కావలెను. Sal+PF+ESI కలవు. ✆ 63045 72665

జూనియర్ అకౌంటెంట్-Tally అనుభవం-జీతం: 15K-18K మరియు ఆఫీసు స్టాఫ్ 2 వీలర్ గలవారు సంప్ర. LIC కాలనీ, VJA. ✆ 92904 76666

బెంజిసర్కిల్ హైస్కూల్‌కాలేజ్ దగ్గర గైనకాలజీ హాస్పిటల్ కొరకు BHMS, BAMS, PHARM-D డ్యూటీ డాక్టర్స్ (F/M) నర్సులు IN HOUSE OT స్టాఫ్ (M/F) వాచ్‌మెన్ ఫ్యామిలీ 10వ తరగతి పాస్, అటెండర్స్ (ఆడ), సూపర్‌వైజర్స్ (M), PRO'S టూవీలర్ కలిగి ఉండాలి. ✆ 99894 62345.

ఆటోఫైనాన్స్ ఆఫీస్ నందు కంప్యూటర్ అనుభవం గల టెలీకాలర్స్ (లేడీ) 15K, కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ (డిగ్రీ 2 వీలర్) 25 వేలు. ✆ 99495 58181, 81215 58181

WANTED
ప్రముఖ VYASA కాలేజి విజయవాడ నందు పనిచేయుటకు
➢ COUNCELLORS - 4
➢ TELE CALLERS - 10
➢ PRO'S - 8
➢ CLASS INCHARGES - 4
➢ COMPUTER OPERATORS - 2
కావలెను
✆ 9133 660 500 / 400

ACCOUNTING

Wanted Accountant in Aqua Company located in Undi, Near Bhimavaram. Qua: B.Com or MBA. Exp: 2 Years. Salary 25K to 40K. ✆ 99393 45699.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu